



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 250

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 13 ఫిబ్రవరి 2024




సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథరెడ్డి. రాజ్యసభ అభ్యర్థులకు బీ%--%ఫారం అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు.

–తాడేపల్లి,కలంకౌంటర్ :

# డిఎస్సీ 2024 నోటిఫికేషన్ జారీ

- విడుదల చేసిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ
- మొత్తం 6100 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ
- మార్చి 15 నుండి 30 వరకూ (సెలవు రోజులు మినహా)పరీక్షలు
- డిఎస్సీ నిర్వహణకు సంబంధించిన జిఓలు 11,12 విడుదల
- http//cse.gov.in పేరిచ ప్రత్యేక వెబ్ సైట్ ప్రారంభం
- 9505619127,9705655349 ఫోన్ నంబర్లతో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ప్రారంభం



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో 6వేల 100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన 2024 నోటిఫికేషన్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. ఈమేరకు సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్సి నోఫికేషన్ ను విడుదల చేయడంతో పాటు డిఎస్సి నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన జిఓలు 11,12 లను కూడా ఆయన విడుదల చేశారు. అదే విధంగా డిఎస్సి 2024 సంబంధించిన వెబ్ సైట్ %ట్ట్రీజూ//ఎంవ.గ్రశీజ.అఅ% కూడా మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏడు యాజమాన్యాలు కింద ఉన్న జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, ఏపీ మోడల్ స్కూల్స్, ఏపీ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూటషన్ సొసైటి,ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ, (గురుకులం),ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ (ఆశ్రమ్),ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసేటీ,మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సొసైటీల కింద పనిచేస్తున్న విద్యాసంస్థల్లోని ఖాళీలన్నిటి భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ నాటికి ఖాళీ అయ్యే ఉపాధ్యాయ ఖాళీలన్నిటినీ రానున్న డిఎస్సి ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని మీడియాకు స్పష్టం చేశారు. అంతే గాక జీరో వేకెన్సీ అనే విధానంతో ఏడాదికి సంబంధించి ఖాళీలను ఆఏడాదే భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి బొత్స తెలిపారు. డిఎస్సి నిర్వహణకు మొత్తం 122 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగు తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. మార్చి 15 నుండి 30 వరకూ కంప్యూటర్ ఆధారిత ఆన్లైన్ విధానంలో ఈ పరీక్షలు జరుగుతాయని, పండుగలు, ప్రభుత్వ సెలవు దినాలను మినహాయించి మిగతా రోజుల్లో పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. డిఎస్సి 2024 కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి వీలుగు కమీషనర్ పాఠశాల విద్యాశాఖ వారి కార్యాలయంలో ఇప్పటికే ప్రత్యేక హెల్ప్ డెస్క్ పనిచేస్తోందని ఆ హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్లు 9505619127, 9705655349 అని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ ప్రకాశ్ మాట్లాడుతూ డిఎస్సి 2024 కు సంబంధించి రెండు జిఓలు 11,12లను మంత్రి చేతుల మీద విడుదల చేయడం విడుదల చేయడం జరిగిందని చెప్పారు. జిఓ సంఖ్య 11లో ఉపాధ్యాయ నియామకం వంటి పూర్తి వివరాలు దానిలో ఉంటాయని తెలిపారు.అలాగే జిఓ సంఖ్య 12లో వివిధ అర్హతలు వాటికి సంబంధించి వివరాలు పొందుపర్చబడ్డాయని చెప్పారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్



సురేశ్ కుమార్ మాట్లాడుతూ డిఎస్సి 2024కు సంబంధించి నోటిఫికేషన్ మంత్రి చేతుల మీదగా జారీ చేయడం జరిగిందని, ఈనెల 12 నుండి 21 వరకూ అభ్యర్థులు ఆన్లైన్ విధానంలో ఫీజు చెల్లించవచ్చని, ఈనెల 22 వరకూ అన్లైన్ లో ధరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు.మార్చి 5వ తేదీ నుండి హాల్ టిక్కెట్లను ఆన్లైన్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 15 నుండి 30 వరకూ డిఎస్సి 2024 వరీక్షలు జరుగుతాయని వచ్చిన ధరఖాస్తులు ఆధారంగా మొత్తం పరీక్షా కేంద్రాలు ఎన్ని అనేది నిర్ణయించడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రోజుకు సరాసరిన 35 వేల నుండి 40 వేల మంది అభ్యర్థులు ఆన్లైన్ కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు వ్రాసేందుకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈపరీక్షల నిర్వహణకు సంబంధించి సందేహాలు నివృత్తి, ఫిర్యాదుల పరిష్కారానికై ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్పు డెస్కు ప్రతి రోజు ఉదయం 10 గం.ల నుండి సా.5గం.ల వరకూ పనిచేస్తోందని దీనిని అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా ఈమీడియా సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ సౌరవ్ గౌర్, పాఠశాలల మౌలిక సదుపాయాల విభాగం కమీషనర్ కె.భాస్కర్, ఎస్పిడి శ్రీనివాస్, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ శోభిత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యత్వానికి నామినేషన్లు దాఖలు చేసిన వైసిపి అభ్యర్థులు



**వెలగపూడి,కలంకౌంటర్ :** త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున వైసిపి సభ్యులు గొల్ల బాబూరావు, వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాధరెడ్డి సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారైన సంయుక్త కార్యదర్శి యం. విజయరాజు వద్ద వారి నామినేషన్లను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పివి.సుబ్బారెడ్డి, ఉప కార్యదర్శి వనితా రాణి,అభ్యర్థులు తరపున రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ ఎంపి విజయసాయి రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద రాజు,గడికోట శ్రీకాంత్ రెడ్డి, మేడా మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం

- ఉద్యోగం ఆలస్యమైతే నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు అందజేస్తాం
- ఎమ్మెల్యేల బదిలీ పేరుతో జగన్ కొత్త పథకం
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



**శ్రీకాకుళం,కలంకౌంటర్ :** ఉత్తరాంధ్రను విజయ సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి దోచుకుంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. భూకబ్జాలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. నరసన్నపేటలో టీడీపీ శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పి కొత్త బ్రాండ్‌లను తీసుకొచ్చి మద్యం తయారీ, విక్రయం వాళ్లే చేస్తూ జనం డబ్బు లాగేస్తున్నారని మండిపడ్డారు. 151 సీట్లు గెలిచి జగన్ రాష్ట్రానికి ఏం సాధించారు? ఎమ్మెల్యేల బదిలీ పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. ఒక నియోజకవర్గంలో పనిచేయని వారు మరో నియోజకవర్గంలో పని చేస్తారా? ఎమ్మెల్యేల బదిలీ తీసుకొచ్చినప్పుడే జగన్ ఓటమిని అంగీకరించారు. ఢిల్లీ లో ఉన్న వైసీపీ ఎంపీలు కూడా ఆయనకు బైబై అంటున్నారు. వంద సంక్షేమ కార్యక్రమాలను సీఎం జగన్ కట్ చేశారు. రాబోయేది టీడీపీ–జనసేన ప్రభుత్వం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. ఉద్యోగం ఆలస్యమైతే నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు అందజేస్తాం. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కానీయం. అవసరమైతే



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఏ పి సి సి చీఫ్ షర్మిల.

–హైదరాబాద్,కలంకౌంటర్ :

# వైఎస్ షర్మిలపై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు



**విజయవాడ,కలంకౌంటర్ :** వైఎస్ షర్మిలపై మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. షర్మిల మొన్నటి వరకు తాను తెలంగాణ బిడ్డ అన్నారు.. ఇప్పుడు ఆమె మరో కొత్త అవతారం ఎత్తారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో పార్టీ పెట్టి ఏమి చేయలేక గాలికొదిలేశారు.. ఇప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విచ్ఛిన్నం చేసిన కాంగ్రెస్ పార్టీలో చేరారని విమర్శించారు. నిజమైన రాజన్న బిడ్డ సీఎం జగన్ మాత్రమేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ షర్మిల కేవలం వైఎస్ ఆస్తుల కోసమే రోడ్డు ఎక్కారని తీవ్ర ఆరోపణలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు వదిలిన బాణం షర్మిల అని సెటైర్ వేశారు. ఇదిలా ఉంటే, ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి రోజా సొంత నియోజకవర్గం నగరిలో పర్యటించిన షర్మిలపై రోజాపై నిప్పులు చెరిగారు. రోజా నగరిలో పెద్ద ఎత్తున భూ కబ్జాలకు పాల్పడిందని ఆరోపించారు. నగరిలో ఏ పని చేయాలన్న మంత్రి రోజాకు కమీషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈ క్రమంలో షర్మిల వ్యాఖ్యలకు మంత్రి రోజా కౌంటర్ ఇచ్చారు...



# ప్రజల నుండి సమస్యల. అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే కొడాలి నాని



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో గుడివాడ, పరిసర ప్రాంతాల ప్రజల నుండి ఎమ్మెల్యే కొడాలి నాని సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజానీకం తమ సమస్యలను ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకురాగ, సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసిన ఎమ్మెల్యే నాని పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. రూరల్ మండలం చినఎరుకపాడు స్మశాన వాటిక సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కొడాలి నాని, స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. అడిగిన వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కొడాలి నానికు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. గుడివాడ పట్టణానికి చెందిన పలు పేద కుటుంబాలు, తమ కుటుంబంలోని వారి ఆరోగ్య సమస్యలపై ఎమ్మెల్యే కొడాలి నానిను కలిశారు.సమస్యలు విన్న ఎమ్మెల్యే నాని ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకున్నారు.ఆరోగ్య సమస్యలతో ఆయనను కలిసిన పలు కుటుంబాలకు తక్షణ సహాయంగా సొంత నిధులను అందజేశారు. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, పలు గ్రామాల పెద్దలు, గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజానీకం ఎమ్మెల్యే కొడాలి నానిను కలిసిన వారిలో ఉన్నారు.

# సచివాలయంలో ఉద్యోగుల అంశాలపై మంత్రుల బృందం సమావేశం

**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అంశాలు, పెండింగ్ అంశాలపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ,ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఆర్థిక శాఖ కార్యదర్శి కె.వివి సత్య నారాయణ,సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్,జిఏడి అదనపు కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా వర్చువల్ గా మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్ పాల్గొన్నారు. అలాగే ఉద్యోగాల నుండి ఎపి ఎన్జీవో సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.వెంకట్రామిరెడ్డి,ఎపి ఎస్టియు అధ్యక్షులు సాయి శ్రీనివాస్, పిఆర్టియు అధ్యక్షులు యం.కృష్ణయ్య, యూటీఎఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎపిటిఎఫ్ అధ్యక్షులు జి.హృదయరాజు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెసిఆర్. సూర్యనారాయణ,ఎపి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎస్.బాలాజీ,ఎపి ప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు సంసాని,ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్,అదే సంఘం మరో విభాగం అధ్యక్షులు ఎస్. మల్లేశ్వరరావు తోపాటు ఆయా సంఘాల జనరల్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జయంతి వేడుకలు



**గంపలగూడెం( ఎన్ టి ఆర్ జిల్లా),కలంకౌంటర్ :** గంపలగూడెం మండలం పెనుగొలను లో సోమవారం షిరిడి సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో రామభక్తుడు, వాగ్గేయకారుడు భక్త రామదాసు (కంచర్ల గోపన్న) జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాచలంలో రామాలయం నిర్మించి, దాశరధి శతకము, ఎన్నో రామ సంకీర్తనలు రచించి , ఆనంద భైరవి రాగాన్ని తొలిసారి ఉపయోగించిన వాగ్గేయకారుడు గా రాందాసు చరిత్రలో నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి శంకరయ్య, పూటుకూరు యజ్ఞకృష్ణ, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం-స్పందన అర్జీలు235 స్వీకరణ...

● జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి...



**ఏలూరు, కలంకౌంటర్ :** సోమవారం ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి డి. పుష్పమణి డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, హౌసింగ్ పిడి కె. రవికుమార్, ఎపిక్ జోనల్ మేనేజర్ కె .బాబ్జి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజిలెన్స్ సివిల్ సప్లై అధికారిని దేవకి దేవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ తో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా డిఆర్ఓ డి. పుష్పమణి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన 235 అర్జీలు స్వీకరించడం జరిగిందని ప్రతి అర్జీ సంబంధిత అధికారులు క్షుణంగా పరిశీలించి సకాలంలో అర్జీదారుడికి నాణ్యమైన పరిష్కారం చూపించాలని తెలిపారు. అందిన అర్జీలలో చేతకాయి గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు తమకు మూడు ఏంటి సర్వీసులు ఉన్నట్లు కరెంటు డిపార్ట్మెంట్ వారు తప్పుగా చూపించారు తమకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలు రావడంలేదని మూడు కరెంటు సర్వీసులను తొలగించి నాకు న్యాయం చేయమని అర్జీ అందజేశారు. వెంకటాపురం గ్రామానికి చెందిన తేజస్విని తమ పాపకు వినికిడి మిషన్ ఇప్పించవలసిందిగా అర్జీ అందజేశారు.పోలవరం పోలవరంమండలం రూటి గుంట చెందిన సాంబశివరెడ్డి ఆర్టీజి కొండ రెడ్డి గ్రాంట్లు నుంచి ట్రాక్టర్ మంజూరు చేయమని అర్జీ అందజేశారు. తూటాగుంటకు చెందిన కొండ సరిత ఆర్ అండ్ ఆర్ సంబంధించిన 18 సంవత్సరాలు నిండిన తమకు ప్యాకేజీ మంజూరు చేయవలసిందిగా అర్జీ అందజేశారుచేశారు కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని చొరవతోనే ఎన్ టి ఆర్ కు భారతరత్న సాధ్యం

● పద్మ భూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్



**అమరావతి,కలంకౌంటర్ :** జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు మార్గం చూపిన తెలుగుదేశం వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్య కథా నాయకుడు నందమూరి తారక రామారావుకు భారత రత్న ఇచ్చేందుకు ప్రధాని చొరవ చూపాలని పద్మ భూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ పేర్కొన్నారు. భరతమాత ముద్దు బిడ్డలు పి.వి. నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్‌లకు మరణానంతరం "భారత రత్న" ప్రదానం చేసిన నేపధ్యంలో, డాక్టర్ ఎన్.టి.రామారావును కూడా అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో గౌరవించాలని యార్లగడ్డ మరోసారి విన్నవించారు. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ఆయన ఈ మేరకు ప్రధానికి లేఖ రాసారు. నటుడిగా, ముఖ్యమంత్రిగా డాక్టర్ ఎన్టీఆర్ భారతీయ సంస్కృతి పరిరక్షణలో కీలక భూమిక పోషించారన్నారు. సంక్షేమ రాజ్యం, పరిపాలనా సంస్కరణలు, మహిళా సాధికారత, జాతీయ రాజకీయాలు, ప్రజా జీవితం తదితర విభిన్న అంశాలలో ఎన్టీఆర్ చేసిన కృషి అజరామరమన్నారు. దివంగత ఎన్.టి. రామారావు 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారా దేశంలో 'ప్రత్యామ్నాయ రాజకీయాలకు' పెద్దపీట వేశారన్నారు. 1989లో కేంద్రంలో రెండవ కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో నందమూరి ప్రధాన పాత్ర పోషించారని, దివంగత ఎన్టీఆర్ నటుడిగా అనేక పౌరాణిక పాత్రలు ధరించి తెలుగు ప్రజలతో పాటు భారత దేశ ప్రజల మనస్సులలో తనకంటూ ఒక శాశ్వత స్థానాన్ని పొందారన్నారు. ఈ ప్రక్రియలో ప్రాచీన భారతీయ ఆలోచన, తత్వశాస్త్రం, సంస్కృతి యొక్క సద్గుణాలను ఎన్టీఆర్ హైలైట్ చేశారన్నారు. నటుడు, రాజకీయ నాయకుడు స్వర్గీయ ఎంజి రామచంద్రన్‌ను 35 సంవత్సరాల క్రితం 'భారతరత్న'తో సత్కరించారని, అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని, స్వర్గీయ ఎన్.టి.రామారావుకు 'భారతరత్న' ప్రదానం చేయాలని యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ ప్రధానికి ఒక లేఖ ద్వారా విన్నవించారు.

# మార్కెట్ చైర్మన్ అరుణ పై దాడి అమానుషం

● తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణ పై రైతులు దాడి చేయడం అమానుషమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం అధ్యక్షులుఇరుకుల్ల రామకృష్ణ గుప్తా తీవ్రంగా ఖండించారు ఆర్య వైశ్యులు మార్కెట్ చైర్మన్ గా ఉండడం కొందరు జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాటుపడుతున్నారని ఆరోపించారు సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యులకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందని అన్నారు తుకాలలో మోసాల జరిగితే గిట్టుబాటు ధర లబిచక పోతే చైర్మన్ కు సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుషమైన చర్యని అన్నారు ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ లు చేసిన వారు ఉన్నారు కానీ ఏ మార్కెట్ చైర్మన్ పై కూడా దాడి చేయలేదని అన్నారు ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని అన్నారు దోషులను శిక్షించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టేందుకు కూడా ఆర్యవైశ్యుల సిద్ధంగా ఉన్నారని అన్నారు

# ఉజ్వల భవిష్యత్తు , ఉపాధికి మార్గం చూపే పాలిటెక్నిక్

● సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి ● ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా పాలిసెట్ 2024 నిర్వహణ ● ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ప్రవేశ పరీక్ష కోసం ఉచిత శిక్షణ

**విజయవాడ,కలంకౌంటర్ :** పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తు, పిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉత్తమమైన మార్గం "పాలిటెక్నిక్ విద్య" మాత్రమేనని సాంకేతికి విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ లలో ప్రవేశం కోసం "పాలిసెట్-2024" ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 27వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నామన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్ధులలో పాలిటెక్నిక్ పట్ల మరింత అవగాహన పెంపొందించే క్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి రూపొందించిన సమాచారా కరదీపిక, కరపత్రాలు, గోడ పత్రికలను సోమవారం సాంకేతిక విద్యా శాఖ కేంద్ర కార్యాలయంలో నాగరాణి ఆవిష్కరించారు. ఈ ప్రచార కరదీపికలో పాలిటెక్నిక్ విద్యతో కలిగే ప్రయోజనములు, పాలిటెక్నిక్ విద్య పూర్తి చేసిన విద్యార్ధులు పొందుతున్న ఉపాధి అవకాశాలు, జీత భత్యాల వివరాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పాలిసెట్-2024 ప్రవేశ పరీక్ష గురించి విద్యార్ధులకు మెరుగైన అవగాహన కల్పించే క్రమంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో అవగాహన సదస్సులు నిర్వహించ నున్నామన్నారు. పదవ తరగతి పరిక్షలు పూర్తయిన వెంటనే అన్ని (87) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచితంగా "పాలిసెట్-2024" ప్రవేశ పరీక్ష కు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఈ కోచింగ్ ఇంగ్లీష్, తెలుగు మీడియం లో ఇవ్వడమే కాకుండా, ప్రవేశ పరీక్ష కొరకు రూపొందించబడిన స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లేబరేటరీలను ఆధునీకరించి, వసతి కల్పనను సైతం మెరుగుపరచామని నాగరాణి వివరించారు. ఎన్ బిఎ గుర్తింపు పొందిన ప్రభుత్వ పాలిటెక్నిక్ లతో ఈ విద్యా సంవత్సరము (2024-25) నుండి విద్యార్ధులకు మెరుగైన విద్యనందించుటకు రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంసిద్దంగా ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్య పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశములను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్ప%శీ%దములు చేసుకున్నామన్నారు. గోడ పత్రిక అవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు, సంయిక్త కార్యదర్శి జివివిఎస్ ఎన్ మూర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ జానకి రామయ్య, ఉప కార్యదర్శులు డిఎస్ఎస్ ఎన్ వి ప్రసాద్ బాబు, రవికుమార్, వేణు మాధవ్, ఓఎస్డి రత్నసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు





**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభంకానున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించారు. ఆలయంలో ఈ సందర్భంగా చక్రధరరావు వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలలో మొదటి రోజైన మంగళవారం శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించుట, శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుని చేయు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14వ తేదీ బుధవారం శేష వాహనముపై స్వామివారిని గ్రామోత్సవం నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి ఎదురుకోలు ఉత్సవం, దివ్య కళ్యాణ మహోత్సవాల అనంతరం నంది వాహనంపై గ్రామంలో ఊరేగిస్తారు. 15వ తేదీ గురువారం రాత్రి 8 గంటలకు స్వామివారి రథోత్సవం కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా టపాసులు, ప్రత్యేక కార్యక్రమాల నడుమ నిర్వహిస్తామన్నారు. 16వ తేదీ శుక్రవారం ఉదయం వసంతోత్సవం, అవభృత స్థానోత్సవం, శ్రీ సుబ్రహ్మణ్య మాల దీక్ష విరమణ, పూర్ణాహుతి అనంతరం మధ్యాహ్నం వేద విద్వత్ సభ, పండిత సత్కారము, రాత్రి శమీ వృక్ష పూజ, మయూర వాహనంపై శ్రీ స్వామి, అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. చివరి రోజు అయిన 17వ తేదీ శనివారం సుబ్రహ్మణ్య హవనము, రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీ స్వామివారి పుష్పశయ్యాలంకృత పర్యంక సేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నట్లు చెప్పారు. అన్ని శాఖల అధికారుల సహకారంతో కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఆలయంలో జరుగు నిత్య ఆర్జిత సేవలు నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. కావున భక్తులు శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లను దర్శించుకుని కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా చక్రధరరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి - కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి అన్నారు.పురపాలక సంఘ కార్యాలయమునందు సోమవారం మున్సిపల్ కమిషనర్ స్పందన,డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమమునిర్వహించే. స్పందన ద్వారా 10 అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.క్రిష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రతి సోమవారం కందుకూరు పురపాలక సంఘం కార్యాలయము కమీషనర్ వారి ఛాంబర్ నందు జరుగు స్పందన /డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవలసినదిగా పట్టణప్రజలకు మున్సిపల్ కమీషనర్ కె.వి.క్రిష్ణారెడ్డి తెలియజేశారు. పురపాలక సంఘ పారిశుధ్య వగైరా సమస్యలు కొరకు కార్యాలయ నెం : 9177700267నకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చునని తెలిపియున్నారు.

# 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం






(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్ర రాష్ట్రమే ఉక్కు పరిశ్రమను కొనుగోలు చేస్తుంది. అవినీతి ఆరోపణలపై సమాధానం చెప్పేందుకు జగన్ సిద్ధంగా ఉన్నారా?" అని లోకేశ్ ప్రశ్నించారు.

**లోకేష్ కు శ్రీకాకుళం ప్రజల వినతుల వెల్లువ..** శంఖారావం కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం వచ్చిన యువనేత లోకేష్ కు వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఇస్లాం బ్యాంక్ ద్వారా మైనార్టీల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, ప్రస్తుత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, టీడీపీ అధికారంలోకి వస్తే తమవర్గం సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యువనేతను కోరారు. జగన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా తీసుకువచ్చిన ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని శ్రీకాకుళం జిల్లా టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున న్యాయవాదులు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ చట్టం వల్ల పేదలు, బడుగు, బలహీనవర్గాల వారికి అన్యాయం జరుగుతుందని, ఆస్తులపై హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ఉత్తరాంధ్రలో నివసించే తెలగ కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, తమ కులాన్ని బీసీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని ఆ వర్గ ప్రతినిధులు యువనేతను కలిసి కోరారు. టీటీడీ బోర్డు మెంబర్ గా పద్మశాలీలకు అవకాశం కల్పించాలని, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని శ్రీకాకుళం జిల్లా పద్మశాలీ సంఘం సభ్యులు యువనేతను కలిసి విజ్ఞప్తి చేశారు. కళింగ కోమటి కులానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని, తమ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్పించేందుకు కృషిచేయాలని ఆ సంఘం ప్రతినిధులు యువనేతను కోరారు. సొండి కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చడంతో పాటు ప్రత్యేక బీసీ కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఆదుకోవాలని ఆ సంఘం ప్రతినిధులు కోరారు. అందరి సమస్యలు సావధానంగా విన్న లోకేష్.. టీడీపీ అధికారంలోకి రాగానే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కందుకూరు ఆర్టీసీ వారి అరుణాచల బస్సు యాత్ర



**కందుకూరు,కలంకౌంటర్ :** మాఘ పౌర్ణమి సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ కందుకూరు డిపో వారి అరుణాచల యాత్ర, తేదీ22/2/2023 సాయంత్రం 8 గంటలకు కందుకూరు నుండి అరుణాచలంనకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరును. ఈ యాత్ర నందు కానిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం గిరిప్రదక్షిణ, విష్ణుకంచి, శివకంచి, తిరుత్తిని, మొదలగు పుణ్యక్షేత్రంలను దర్శించుకొనవచ్చును టికెట్ ఒకరికి భోజనంతో కలుపుకొని 2600/-ఈ ఫోన్ నెంబర్ 7382889870 ను సంప్రదించవలెనని ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి తెలిపారు.




## తిరుపతి జిల్లా ఎస్.పి గా బాధ్యతలు చేపట్టిన మల్లికగర్గ్

-తిరుపతి జిల్లా ,కలంకౌంటర్ :

# టీడీపీ చూపు మాజిల వైపు

● గత నాయకుల పాలనా దక్షతకు ఇదే నిదర్శనం. ● ఏ ఎన్నికకు అయిన మాజిల సహకారం తప్పనిసరి ● మాజిల మొత్తం కలయిక టీడీపీ గెలుపు కు ప్రతీక అంటున్న విశ్లేషకులు ● ఇప్పటివరకు మాజిలు లేనిదే గెలుపు సాధ్యం కాని వైనం



**పిట్టలవాని పాలెం/ బాపట్ల,కలంకౌంటర్ :** బాపట్ల రాజకీయాలు రోజు రోజుకు వేడి పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో అధికార పార్టీ కోసం మాట్లాడే ద్వితీయ శ్రేణి నాయకులే కరువయ్యారు. దీనికి ప్రధాన కారణం ఆ పార్టీ లో ఈ గడిచిన నాలుగు సంవత్సరాలకాలం లో చోటు చేసుకున్న మార్పులు, పరిస్థితులు. ఇది ఇలా ఉంటే బాపట్ల లో టీడీపీ గెలిచి సుమారు రెండు దశాబ్దాల కాలం అయ్యింది అప్పటి నుండి జాతీయ పార్టీ ,దానికి అనుసంధానంగా వున్న ప్రాంతీయ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తు వొచ్చారు. వీరి విజయం లో ప్రతి ఎన్నికలో మాజిల పాత్ర పూర్తి స్థాయిలో ఉంది. కానీ మాజీ లు వారి అనుభవం అంత రంగరించి నమ్మి ఒచ్చిన వారికి మాత్రం గెలుపు చూపిస్తూ వొస్తున్నారు. ఇది బాపట్ల లో ఒక చరిత్ర లాగానే మిగిలిపోతుంది. ముఖ్యమంత్రి అభ్యర్థులు ఎవరైనావారినివారిని చూసి గెలిపించే రోజుకు పోయాయి అంటూ ప్రజల్లో నానుడి మొదలైంది.ఇప్పుడు మాజిల ప్రస్థానానికి సమయం వొచ్చింది. మాజిల కు గతంలో దగ్గరగా ఉన్న నాయకుడు ఇప్పుడు దూరం కావటం తో నూతనంగా రాజకీయాలు ప్రవేశం ఇచ్చిన వ్యక్తి కి సహకారాన్ని అందించటానికి సిద్ధం అయ్యారు. బాపట్ల రాజకీయాలు తెలిసిన ప్రతిపక్ష పార్టీ అధినేత కూడా ఇప్పటి నాయకుని మాజిల లను కలుపుకుని వెళ్ళాలి అని సూచించినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి నియోజకవర్గ స్థాయి లో. ఇదే క్రమంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు కూడా అందరిని కలుపుకుని వెళ్లే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకొని మంతనాలు కూడా జరుపుతున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో ఇప్పటికి మాజీలకు బలమైన క్యాడర్ ఉంది అంటే అతిశయోక్తి కాదు. ఈ క్యాడర్ తమని నమ్మిన నాయకుని కోసం ఎంత దూరమైన వెళ్ళటానికి సిద్ధం గా ఉన్న వారు. వీరు తమ పరిధిలోని గ్రామాలలో ఏది అయిన చేసే సత్తా ఉన్న వ్యక్తులు. ఇప్పటి అధికార పార్టీ నాయకుల్లో ఈ పరిస్థితి లేక న్యాయకత్వ లోపం పూర్తి స్థాయిలో ఉంది. మాజీలు తమ సమయంలో క్యడర్ కు ఇచ్చిన ప్రాధాన్యత వలనే ఇప్పుడు వీరు పదవిలో ఆ నాయకుడు లేకపోయినా నమ్మిన బంటు ల్లా ఉంటున్నారు అనేది బహిరంగ సత్యం. ఇప్పుడు ఈ మాజీలు అందరూ కలిసి అధికార పార్టీ పై ఇప్పుడే స్వరం పెంచుతూ జరిగిన పరిణామాలు ఇప్పటి నుండి ప్రజల్లోకి తీసుకువెళ్ళటానికి సిద్ధం అవుతున్నారు. కమిషన్ల కోసం అభివృద్ధి అనే అభూత కల్పన అధికార పార్టీ నాయకుడు చేశాడని ఆధారాలతో సహా ప్రజల్లోకి వెళుతున్నారు. చూడాలి అందరూ కలిసి టీడీపీ కి ఏ స్థాయి విజయాన్ని అందిస్తారో....

# వెలుగు( డ్వాక్రా) వైసిపి నాయకులు కలయికతో హైడ్రామా

● యాన్ మేటర్ ఎంపికకు అనేక మలుపులు ● ముగ్గురు మహిళల పోటీలో పట్టాభిషేకం ఎవరికి ?
● అధికార పార్టీకా?ప్రజా తీర్పుకా? ● అల్లూరు లో యాన్ మేటర్ ఉద్యోగానికి ఉత్కంఠ




**పిట్టలవాని పాలెం,బాపట్ల జిల్లా,కలంకౌంటర్ :** పిట్లవానిపాలెం మండలంలోని అల్లూరు గ్రామంలో యాన్ మేటర్ గా విధులు నిర్వహిస్తున్న జెట్టి పార్వతిని వయసు నిండి పోయిందంటూ బలవంతంగా విధుల నుండి పిట్టలవాని పాలెం మండలం డ్వాక్రా వెలుగు కార్యాలయం ఏపిఎం సంతోష్ కుమార్ తొలగించారు. ఈ సంఘటన తో ముగ్గురు మహిళలు తెరపై కొచ్చారు. వీరిలో ఒక మహిళ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరచగా, డ్వాక్రా వెలుగు కార్యాలయం అధికారులు వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. మరో ఇద్దరు మహిళలు గ్రామంలోని డ్వాక్రా మహిళలు బలపరిచారు. దీనితో అసలు కథ అడ్డం తిరిగింది ఖాళీగా ఉన్న యాన్ మేటర్ పోస్ట్ ను భర్తీ చేసేందుకు వెలుగు కార్యాలయం ఏపిఎం సంతోష్ కుమార్ తన సిబ్బందితో వైసీపీ నాయకుల సూచన సలహాలతో సోమవారం ఉదయం అల్లూరు నత్తల వారి పాలెం లోని కమ్యూనిటీ హాల్ వద్ద ఎలక్షన్ ఓటు పద్ధతి ద్వారా ఎన్నుకునేందుకు డ్వాక్రా గ్రూప్ లీడర్లతో ప్రత్యేక సమావేశాన్ని గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారు. గ్రామంలో యంత్ర శబ్దం మైకు ద్వారా కానీ దండోరా వేయించకుండా గతంలో పనిచేసిన యానిమేటర్ జెట్టి పార్వతికి సమాచారం కూడా ఇవ్వకుండా పక్క పథకం ప్రకారమే నిర్వహించారంటూ పలువురు బహిరంగ ఆరోపిస్తున్నారు. ఈ బరిలో ముగ్గురు మహిళలు పోటీలో ఉండగా ఒక మహిళను వాలంటరీగా విధులు నిర్వహిస్తున్నారు. మీరు అందుకు అనర్హులు అంటూ పోటీలో పాల్గొనకుండా అతి తెలివిగా పక్కకు తప్పించారు అయితే రాజకీయ నాయకులు బలపరిచిన మరో మహిళను డ్వాక్రా మహిళలు బలపరిచిన బడుగు జయ శ్రీ ఇరువురి ఇద్దరికీ ఓటింగ్ పద్ధతి ద్వారా నిర్వహించగా బడుగు జయ శ్రీ 19 ఓట్లు రాగా మరో మహిళకు 4 ఓట్లు రావడంతో జయశ్రీకి యాన్ మేటర్ పదవి పట్టం కట్టవలసి వస్తుందని ఏపీఎం సంతోష్ కుమార్ అతి తెలివి తేటలు ప్రదర్శించారు అంటూ గ్రామంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయ శ్రీ అయినా నువ్వు వాలంటరీగా విధులు నిర్వహిస్తూ వైదొలగావు, రిజైన్ చేసినట్లు లెటర్ లేదు కదా ఉంటే తీసుకురమ్మని అని అక్కడ ఒక పెద్ద మెలికి వేశారు .జయశ్రీని తప్పించడానికి వెలుగు అధికారులు తప్పించుకోవడానికి చివరి అస్త్రాన్ని ప్రయోగించారు. ఓటింగ్ పెట్టే ముందు తెలియదా? వెలుగు అధికారులకు రిజైన్ చేసిన లెటర్ కావాలని వెలుగు కార్యాలయం అధికారులకి ఇంత లాజిక్ ఎలా మర్చిపోయారు? రాజకీయ నాయకులు స్క్రిప్ట్ ప్రకారమే అంత ఈ హై డ్రామా అని డ్వాక్రా మహిళా ఆరోపిస్తున్నారు. ఒక మహిళను వాలంటరీగా విధులు నిర్వహిస్తున్నారు అనర్హులు అన్నారు. మరో మహిళను వాలంటరీగా రిజైన్ లెటర్ కావాలన్నారు హే ప్రభు హరే రామకృష్ణ జగద్గురు అనుకున్నదొకటి జరిగింది ఒకటి బోల్తా పడితివే బుల్బుల్ పిట్ట అన్న చందనంగా వెలుగు కార్యాలయం ఏపీఎం సంతోష్ కుమార్ సిబ్బంది తలలు పట్టుకున్నారు. అటు కక్కలేక ఇటు మింగలేక రాజకీయ నాయకులు ఒత్తిడితో ఉక్కిరి బిక్కిరి అయిపోయారు. అర్హత ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకోవడం తప్ప అర్హత కలిగిన వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందవు అనడానికి ఇదొక గొప్ప నిదర్శనంగా చెప్పవచ్చు. ఇది అంతా గమనిస్తున్న డ్వాక్రా మహిళలు గ్రామ ప్రజలు వెలుగు అధికారులపై విరుచుకుపడి తిరగబడ్డారు అసలేం జరుగుతుందో తెలియదు. కాసేపు గందరగోళం వాతావరణం నెలకొంది వెలుగు సిబ్బంది ఇంకా కొన్ని గ్రూపులు సభ్యులు రావాల్సి ఉంది మరోసారి వచ్చి ఎన్నికలు నిర్వహిస్తాము అని మొహం చాటేసి అక్కడినుంచి మెల్లగా జారుకున్నారు.

# హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం






**ప. గో. జిల్లా,కలంకౌంటర్ :** భీమవరం రూరల్ మండలం, దిరుసుమర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హ్యూమన్ రైట్స్ ఏపీ చైర్మన్ పత్రిపాటి శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ హక్కులపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి నేషనల్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ రావూరి బాలరాజు ముఖ్యఅతిథిగా, గ్రామ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భీమవరం మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, ఎంపీటీసీ నాగమణి, కోళ్ల బాలకృష్ణ, పత్రిపాటి శ్రీను ల సమక్షంలో వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ రావూరి బాలరాజు హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క నిమిషం నేను రాజశేఖర్ రెడ్డి బిడ్డను కాదనుకుంటాను

● రండి చూసుకుందాం: నగరిలో సవాల్ విసిరిన షర్మిల

**నగిరి,కలంకౌంటర్ :** ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ఆదివారం నగరిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలకు ఘాటు హెచ్చరికలు చేశారు. లోకల్ ఎమ్మెల్యే, మంత్రి రోజాపైనా ఆమె విరుచుకుపడ్డారు. "రోజమ్మా..నోరుంది కదా అని పారేసుకోవద్దు..పక్క రాష్ట్రంలో మొన్నటి వరకు నాపై నోరు పారేసుకున్న వారందరూ ఓడిపోయి ఇళ్లలో కూర్చున్నారు.రేపు మీ పరిస్థితి కూడా అంతే అని స్పష్టం చేశారు. ఇంకొకరు..నేను రాజశేఖర్ రెడ్డి బిడ్డను కాబట్టి బాపట్ల నుంచి అవతలికి అడుగుపెట్టనిచ్చాం అని అంటున్నారు. ఒక్క నిమిషం నేను రాజశేఖర్ రెడ్డి బిడ్డను కాదనుకుందాం..రండి.. ఎంతమంది వస్తారో రండి.. చూసుకుందాం. ఏం చేస్తారో చేయండి... మీ దమ్మేందో చూపించండి. సిగ్గుండాలి కదా..రాజశేఖర్ రెడ్డి పేరుతో... రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం నిలబడ్డామని చెప్పుకుంటూ ఇంత దయనీయంగా.. ఇంత దరిద్రంగా ఆడ, మగ తేడా లేకుండా నీచంగా వ్యవహరించారు. ఈ ఐదేళ్లలో అన్ని మాటలు తప్పారు. రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలనకు, జగనన్న పాలనకు పోలికే లేదు. ప్రతి మాట తప్పారు. ఇప్పుడు నేనొచ్చి ఇక్కడ తప్పులను ఎత్తిచూపుతున్నాని, చెల్లెల్ని అనే ఇంగితం లేకుండా వ్యవహరిస్తున్నారు. 3,200 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఇదే పార్టీ (వైసీపీ)ని నేను నా భుజాల మీద మోశాను. సమైక్యాంధ్ర కోసం తిరిగాను. ఓదార్పు యాత్ర చేశాను. బై బై బాబు క్యాంపెయిన్ చేశాను. ఎక్కడ అవసరం వస్తే అక్కడ నా సేవలు అందించాను. నాకు ఈ పదవి కావాలి అని అడగలేదు. ఆ పార్టీ (వైసీపీ) ఓ మొక్కగా ఉన్నప్పుడు నా చేతులతో నీళ్లు పోశాను, ఎరువు వేశాను, కాపాడాను. ఇప్పుడా పార్టీ ఓ చెట్టు అయింది. చెట్టయ్యాక నా అవసరమే లేదంటున్నారు.



## కలెక్టర్ ను కలిసిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు

-ప. గో. జిల్లా,కలంకౌంటర్ :

# శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి రూ 50001/-లు విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది.4 కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండపనిర్మాణానికి సోమవారం కీర్తిశేషులు గాలి కామేశ్వరరావు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని ఇందిరాదేవి, కుమారులు గాలి వెంకట రామకృష్ణ, ధర్మపత్ని సుగుణ,వెంకటరమణ కుమార్, ధర్మపత్ని శారదాదేవి రూ 50,001/-లు విరాళం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మంచిరాజు మురళీమోహన్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంచిరాజు మురళి మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

# టీజీతో కలిసి పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న దేవకి



**నరసరావుపేట,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు అత్తులురి సుబ్బారావు, గౌరవాధ్యక్షులు కట్టమూరి శంకర్రావు, ప్రధాన కార్యదర్శి కొత్తూరు దీపక్ కుమార్,కోశాధికారి సేగు రమేష్, కార్యవర్గ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి అయినవోలు సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్యవైశ్యులందరూ కలసికట్టుగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని అన్నారు. పదవులు పొందిన ఆర్యవైశ్యులు నిస్వార్థంగా ఆర్యవైశ్య సమాజానికి సేవలందించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ఆర్యవైశ్యునికి ఇబ్బంది కలిగిన తాను అండగా ఉండాలని అన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్తులూరి సుబ్బారావు మంచి ఉషారైన, సేవాభావం కలిగిన నాయకుడని అన్నారు. అత్తులూరి సుబ్బారావు ఆధ్వర్యంలో పలనాడు జిల్లా ఆర్యవైశ్యులకు మంచి సేవలు అందించాలని అన్నారు. నూతన కార్యవర్గానికి దేవకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులైన టీజీ వెంకటేష్ ను, అంబికా కృష్ణ ను, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ను, జయంతి వెంకటేశ్వర్లను,దేవకి వెంకటేశ్వర్లను జిల్లా ఆర్యవైశ్య సంఘం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు,



తిరువూరు తహసీల్దార్ గా నియమితులైన ప్రకాష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన తిరువూరు సహకార సంఘ అధ్యక్షులు గజ్జల సీతారామారావు, వైస్సార్సీపీ నియోజకవర్గం లీగల్ అడ్వయిజర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైస్ చైర్మన్ రేగళ్ల మోహన్ రెడ్డి, దుర్గమల్లేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు నంబర్ దేవిశెట్టి బాలకృష్ణ, వైస్సార్సీపీ నాయకులు యరదేశి రామారావు, గుమ్మా పాపారావు, నాయిని కోటేశ్వరరావు, తదితరులు

-తిరువూరుకలంకౌంటర్ :

# మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**కందుకూరు,కలంకౌంటర్ :** ఈ మధ్యనే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కందుకూరు మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డిని కందుకూరు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కందుకూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు,ఉన్నం భాస్కర్ రావు, పట్టణ అధ్యక్షులు వరప్రసాద, ఉపాధ్యక్షులు మాల్యాద్రి నాయుడు, రూరల్ మండల అధ్యక్షులు చల్ల వెంకట రాజా, జిల్లా నాయకులు మట్ల ఏడుకొండలు, జగన్నాథ వైకుంఠం, వి.విపాలెం అధ్యక్షులు కూచిపూడి కరుణాకర్ కలసి మునిసిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై చర్చించడం జరిగింది.



తిరువూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణం గురించి సోమవారం గ్రామసభ జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వేణుబాబు అధ్యక్షతన జరిగింది సమావేశం లో పాల్గొన్న భక్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆలయ మేనేజర్ వెంకటేశ్వర రావు, సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

-తిరువూరు,కలంకౌంటర్ :

# నేటి తరం జర్నలిస్టుల కు ఆదర్శం యేమినేని వెంకట రమణ

● ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్

**విజయవాడ ,కలంకౌంటర్ :** నేటి తరం జర్నలిస్టుల కు సీనియర్ జర్నలిస్టు,రచయిత, యేమినేని వెంకట రమణ ఆదర్శమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు. సోమవారం విజయవాడలో రమణయ్య కూల్ డ్రిక్స్ సెంటర్లో సీనియర్ జర్నలిస్టు,రచయిత, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకట రమణ కు ఏ. పి.ఎం.ఏ. నగర అధ్యక్షులు తాళ్ళూరి అనిల్ కుమార్ అధ్యక్షతన ఘన సత్కారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు, స్వచ్ఛంద సేవా ట్రస్ట్ సౌజన్యంతో మాచవరం సేవా ఫౌండేషన్ / తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్టు శ్రీకృష్ణ దేవరాయలు మరియు యోగి వేమన జయంతి ఉత్సవాలు (2024 )లో భాగంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవల్లో కార్యక్రమం ఆదివారం చిట్టినగర్ లోని పుల్లేటికుర్తి ప్రసాద్ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపములో నిర్వహించి యేమినేని వెంకట రమణ ను ""సామాజిక సేవా సామ్రాట్ "" పురష్కారం తో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డు అందుకొన్న యేమినేని ని ఏ పి ఎమ్ పి ఏ రాష్ట్ర, నగర, కార్యవర్గ సభ్యులు ఆయన ఆత్మీయులు అభినందించారు. శాలువలతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ..వెంకట రమణ అటు జర్నలిస్టుగా,ఇటు రచయిత గా సమాజానికి ఎంతో సేవలు అందించారని అందుకే ఆయన నేటి తరం జర్నలిస్టులకు ఆదర్శమని ఆయన అన్నారు. కాగా అవార్డు గ్రహీత యేమినేని వెంకట రమణ మాట్లాడుతూ...ఈ అవార్డు తనదే కాదని మన జర్నలిస్టుల అందరిదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. పి.ఎం.పి.ఏ. రాష్ట్ర నాయకులు పసుపులేటి చైతన్య, ప్రధాన కార్యదర్శి,అంతరాత్మ దినపత్రిక సంపాదకులు గుర్రం శ్రీనివాసరావు, కోటా రాజా, జిర్రా కోటేశ్వరరావు, నాగోతి శ్రీనివాసరావు, (ఎన్ ఎస్ ఆర్),ఫణేంద్ర కుమార్,కోటేశ్వరరావు, సునీల్ శ్రీనివాసరావు జ్వాలజ్యోతి రాజ్ కుమార్ రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా ప్రారంభమైన దంతులమ్మ వార్షికోత్సవాలు







**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉలింగపాలెం లో మచిలీపట్నం గ్రామ దేవత దొంతలమ్మ 92వ వార్షిక మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.సోమవారం ఉదయం దేవాలయంలో కలసా స్థాపన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ 15 వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ దంపతులు, పల్లపోతు నాగ పృద్వి నాగ వెంకట విజయలక్ష్మి సుష్మ దంపతులతో కలిసి స్థాపన జరిగింది.అనంతరం దొంతుల అమ్మవారి పంచలోహ విగ్రహ మూర్తికి పంచామృతాలచే అభిషేకాలు నిర్వహించారు.అనంతరం బ్రహ్మశ్రీ ముట్నూరి రవికుమార్ శర్మచే లంకిశెట్టి దంపతులు చండీ హెూమం నిర్వహించారు.ఫిబ్రవరి 12 నుండి ఫిబ్రవరి 25 వరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు సైకంసోమశేఖర్ మరియు రంగనాయకులు తెలియజేశారు. దొంతులమ్మ దేవాలయానికి తెలంగాణ ప్రాంతానికి చెందిన భక్తులు కూడా వచ్చి దర్శించుకున్నారు.

## రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ న్యూస్ లెటర్ ఆవిష్కరణ



**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ న్యూస్ లెటర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎక్సిక్యూటివ్ చైర్మన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేష సాయి ఆవిష్కరించారు. గత కాలంలో రాష్ట్రం లోని జిల్లా, మండల న్యాయసేవాధికార సంస్థలు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ పొందుపరచిన న్యూస్ లెటర్ ను ఆయన హైకోర్టు ప్రాంగణంలో సోమవారం ఆవిష్కరించారు. అర్హులైన అందరికి ఉచిత న్యాయసహం అందించడంలోనూ, ప్రజలకు న్యాయవిజ్ఞానాన్ని కల్పించంలోనూ యీ సంస్థలు మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి మజ్జి బబిత, హైకోర్టు లీగల్ సర్వీసు ల కమిటీ కార్యదర్శి జి.మాలతి, రాష్ట్య న్యాయసేవాధికార సంస్థ పరిపాలనాధికారి డాక్టర్ హెచ్. అమర రంగేశ్వరరావు పాల్గొన్నారు.

## అర్తమూరులో వైసిపి అరాచక పాలనపై టిడిపి శ్రేణుల ప్రచారం

**బంటుమిల్లి,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు పెడన నియోజకవర్గం ఇన్చార్జ్ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కాగిత కృష్ణ ప్రసాద్ సారజ్యంలో సోమవారం బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామపంచాయతీలో టీడీపీ శ్రేణులు వైసిపి అరాచక పాలనపై ప్రజలను చైతన్యవంతులను చేసే కార్యక్రమం ప్రారంభించారు. మండల టిడిపి కార్యదర్శి బొ ర్ర కాశీ విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఇల్లూరి లీలా కృష్ణ, బోర్ర కన్నబాబు, ఆకునూరి రత్నకుమార్, భూపతి రమేష్ తదితరులు త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపును అలాగే టిడిపి ప్రభుత్వ అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి పర్యటించిప్రచారం చేశారు.

## స్పందన కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ మహేష్

- బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో స్పందన కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీ పి. మహేష్..



**బాపట్ల,కలంకౌంటర్ :** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ గారు స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 48 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటుగా స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.సింగయ్య , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన ప్రకాశం జిల్లా పోలీసు శాఖ

- ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను: ఎస్పీ
- బాగోద్వేగాలకు గురైయిన ఎస్పీ
- పోలీసు వాహనాన్ని స్వయంగా లాగిన పోలీసు సిబ్బంది





**ఒంగోలు, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లాలో రెండు సంవత్సరాల 7 నెల పాటు వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు ఉత్తమ పోలీసింగ్ సేవలందించడంలో, సిబ్బంది సంక్షేమంకు కృషి చెయ్యడంలో తనదైన ముద్ర వేసుకొని సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి జిల్లాకు ఎస్పీగా వెళుతున్న ఎస్పీ మలిక గర్గ్ కి పోలీసు అధికారులు ఘనంగా ఆత్మీయ వీడ్కోల పెరేడ్ నిర్వహించారు. ఎస్పీ ని పూలమాలలు/గజా మాల తో ఘనంగా సన్మానించారు. అనంతరం పోలీసు కవాతు వాహనం లో పెరేడ్ గ్రాండ్ నుండి క్యాంపు ఆఫీస్ వరకు ఎస్ పి ని ఓపెన్ టాప్ జీపు పై ఊరేగించి పూల వర్షం కురిపించారు. పోలీసులు వాహనాన్ని జిల్లా అధికారులు అందరూ తాళ్లతో లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2 సంవత్సరాల 7 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా నుండి బదిలీ అవుతున్నప్పటికీ మీ యొక్క సేవలను ఎన్నడు మరువలేన్నారు. శాంతి భద్రత, నేరాల నియంత్రణ, బందోబస్తు, తుపాను సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా సిబ్బంది కృషి పోలీసుల సేవ తత్వానికి అద్దంపట్టాయని, గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా ముద్దాయిలకు శిక్షలు, ఎలక్షన్ విధులు, మిస్సింగ్ మొబైల్ గుర్తించుట, సిబ్బంది సంక్షేమం, రోడ్డు ప్రమాదాలు నియంత్రణ, ఎన్ఫోర్స్మెంట్, అవార్డ్స్ మరియు వినూత్న కార్యక్రమాలు ఇవన్నీ చేపట్టాలంటే అది కేవలం నా ఒక్కడి కృషి కాదని, మనం అందరం కలిసికట్టుగా పనిచేసి అందువల్లే ఈ విజయవంతమైన ప్రయాణం సాధ్యమైందని అన్నారు. దీనికి హెూంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని, మీరు ఎప్పటికి నామదిలో ఉంటారని సాధారణంగా బదిలీలు సర్వసాధారణమని అయిన అందరిని వదిలి వెళ్ళడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. రెండు సంవత్సరాల 7 నెలల పాటు సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి, ప్రజలకు, పాత్రికేయులకు, ఇతర శాఖల అధికారుల వరకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె. నాగేశ్వరరావు అడిషనల్ ఎస్పీ (క్రైమ్ )ఎస్ వి. శ్రీధర్ రావు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్పీ లు, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# సేవకుడికి ఘన సన్మానం









**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దేసు సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు వివాహ వార్షికోత్సవ సందర్భంగా నగరంలో పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, చక్కా అనీల్ కుమార్, అన్నం బాబురావు, ఉడత్తు శ్రీనివాసరావు, యండూరి సురేష్ తదితరులు మాట్లాడుతూ ప్రచారానికి తావు లేకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి ప్రశంసలు పొందారన్నారు. వ్యాపారవేత్త గా, ఆధ్యాత్మిక సేవకుడిగా నగరంలో గుర్తింపు పొందారన్నారు, ఈ కార్యక్రమం లో .గెల్లి కిషోర్,అన్నం అశోక్ కుమార్, నంబూరి చలపతిరావు, జయవరపు ప్రసాద్,జల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న దేవకి



**త్రిపురాంతకం,కలంకౌంటర్ :** త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఇమ్మడిశెట్టి సుబ్బారావు ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిధిగా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆలయ నూతన చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావుతో కలసి త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమంలో దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మ-ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని పదవుల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని అనడానికి ఇమ్మడిశెట్టి సుబ్బారావు లాంటి ఎందరికో పదవులు ఇవ్వడమేనని అన్నారు.సుబ్బారావు కి చైర్మన్ పదవి ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సుబ్బారావు ఎప్పుడు సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారని అన్నారు. సుబ్బారావుని దేవకి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం దేవకిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ వాసవి సేవాదళ్ అధ్యక్షులు, వైయస్సార్సీపి నాయకులు ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, వైయస్ఆర్ సీపీ నాయకులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com